# కవిత అరెస్ట్

చేసి 54 మందిని ఎంపిక చేస్తే.. ముగ్గురిని మాత్రమే తీసుకుని మిగతా 51 మందిని రద్దు చేశారని విమర్శించారు.సింగరేణి అంశంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సంస్థ కార్మికులపై మాట్లాడడం లేదని విమర్శించారు. సింగరేణిలోని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని.. వేజ్ బోర్డు ప్రకారం వేతనాలు అందజేయాలని.. ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. సింగరేణి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కార్మికుల పిల్లలకు పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 19వ తేదీన జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం విదితమే. కవిత ప్రకటన నేపథ్యంలో బుధవారం ఉదయం సింగరేణి భవన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

# వారి వల్లే పార్టీ ఓడిపోయింది..

ప ఎన్నికల్లో ఓటమికి కారణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బైపోల్స్‌లో ఓటమిపై కార్యకర్తల నుంచి కేటీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. సొంత పార్టీ నాయకుల్లో కొందరు.. కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పలువురు కార్యకర్తలు ఆరోపించారు. సొంత పార్టీ నేతలు సరిగా పనిచేయకపోవడం వలనే బీఆర్ఎస్ ఓడిపోయిందని గులాబీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని నేతలకు చెప్పారు.స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్‌ను పెద్దగా పట్టించుకోలేదని.. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని పార్టీ కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్‌మెంట్‌ను ఎదుర్కోలేకపోవటం కూడా ఓటమికి కారణమని సమావేశంలో బీఆర్ఎస్ క్యాడర్ పేర్కొంది.

# 2047 విజన్ డాక్యుమెంట్ చరిత్రలో నిలిచిపోతుంది: భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబర్ 19: తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్ర ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే 2047 విజన్ లక్ష్యమన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో భారీ స్థాయిలో హైదరాబాద్ లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించబోతున్నామని, దేశంలోని ప్రముఖులు, ప్రపంచ స్థాయి సీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానాలు పంపిందని ఆయన వెల్లడించారు.మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యసాధనలో ప్రతి శాఖ కీలక పాత్ర వహించబోతోందని మల్లు వెల్లడించారు. తో కలిసి విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నామని, వార్ రూమ్ కసరత్తు వేగంగా జరుగుతోందని వెల్లడించారు. యువ రాష్ట్రమైన తెలంగాణ సాధించిన రెండేళ్ల ప్రగతిపై ప్రపంచ దృష్టి పడబోతోందని భట్టి విక్రమార్క అన్నారు.రీజనల్ రింగ్ రోడ్ సహా 36 వేల కోట్ల భారీ ఇన్‌ఫ్రా పనులు వేగవంతమయ్యాయని, మధ్య 39 రేడియల్ రోడ్లు, కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్ల ఏర్పాటు చేస్తున్నామని మల్లు తెలిపారు. రెండేళ్లలో 85 వేల కోట్ల విలువైన రోడ్లు%-%భవనాల పనులు ప్రారంభమవ్వబోతున్నాయని, డ్వాక్రా మహిళలకు ఐదేళ్లలో 27 వేల కోట్లు వడ్డీ రహిత రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉ పముఖ్యమంత్రి తెలిపారు.

# పోలీస్ కస్టడీకి,,,,,ఐబొమ్మ ఇమ్మడి రవి

అతడ్ని ట్రాక్ చేసి.. పట్టుకుని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా అతడిని హైదరాబాద్?లోని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలోనే ఐబొమ్మ కేసులో అరెస్ట్ అయిన ఇమ్మడి రవిని పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఈ పైరసీ మూవీ రాకెట్‌లో కీలక సూత్రధారిగా ఉన్న ఇమ్మడి రైవిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో మరింత లోతైన విచారణ జరిపేందుకు ఇమ్మడి రవిని.. 7 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల విజ్ఞప్తిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు.. 5 రోజుల కస్టడీకి అనుమతిస్తున్నట్లు ఉ త్తర్వులు జారీ చేసింది.

ఇక కోర్టు ఆదేశాలతో ఇమ్మడి రవిని అదుపులోకి తీసుకోనున్న పోలీసులు.. మరిన్ని విషయాలను రాబట్టనున్నారు. కస్టడీలోకి తీసుకుని విచారణలో మరికొన్ని కీలక అంశాలు వెలుగు చూసే అవకాశమున్నట్లు చెప్పారు. మరోవైపు.. ఇప్పటికే ఇమ్మడి రవి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంటర్ అయిన సంగతి తెలిసిందే. అతడు మనీ లాండరింగ్‌కు పాల్పడ్డాడా లేదా అనేది గుర్తించనున్నారు.

కొత్తగా విడుదలైన సినిమాలు, ఓటీటీ వేదికల్లోని కంటెంట్‌ను పైరసీ చేసి.. సినిమా ఇండస్ట్రీకి తీవ్ర నష్టం కలిగిస్తున్న నిందితుడు ఇమ్మడి రవిని ఎట్టకేలకు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు పట్టుకున్న సంగతి తెలిసిందే. ఐ బొమ్మ, బప్పం, ఐ విన్, ఐ రాధ టీవీ పేర్లతో అనేక వెబ్‌సైట్లను రూపొందించి.. గత 7 ఏళ్లుగా పైరసీ సినిమాలు, వెబ్ సిరీస్‌లకు వేదికగా మార్చిన ఇమ్మడి రవి (40)ని పోలీసులు కూకట్‌పల్లిలో శనివారం అరెస్ట్ చేశారు. ఇక కూకట్‌పల్లిలో అతడు నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లో రూ.3 కోట్ల నగదు.. వందల కొద్దీ హార్డ్ డిస్కులు.. సెల్‌ఫోన్లు, కంప్యూటర్లను కూడా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అతడిని బషీర్‌బాగ్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)కు తరలించి అనేక విషయాలు తెలుసుకున్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

## చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు,దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగర ఉమేష్, సజ్జన్ నాయక్, నీలారపు మహేష్. సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి(నమస్తే హైదరాబాద్ ):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండలానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ , మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సరఫరా సమస్యలు, లోపాలు, మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్యలు, పంటసేద్యానికి అవసరమైన విద్యుత్ అందుబాటు, గ్రామాల్లో పురాతనమైన విద్యుత్ స్తంభాలు వైర్లు మార్పిడి వంటి అంశాలపై ఎమ్మెల్యే గారు అధికారులు నుంచి వివరాలు తీసుకున్నారు. ప్రతి గ్రామానికి ప్రాధాన్యత క్రమం ప్రకారం పని ప్రణాళిక సిద్ధం చేసి తక్షణమే అమలులో పెట్టాలని వారు ఆదేశించారు.

ఇటీవల వరుసగా వచ్చిన ఫిర్యాదులను ఉదహరిస్తూ, విద్యుత్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం అని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న కొత్త కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడేషన్, ఎక్కడైనా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొందరగా మార్పిడి చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు.

సమీక్షలో సంబంధిత ఎఈలు, డీఈలు, లైన్‌మెన్లు పాల్గొన్నారు. మండల ప్రజలకు



నిరంతరాయ, సురక్షిత విద్యుత్ సరఫరా అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకై కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా కెపిహెచ్ బి డివిజన్లోని రమ్య గ్రౌండ్ లో పాఠశాల నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, ఆ స్థలాన్ని జిహెచ్ఎంసి కి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు ఉపయోగపడే పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఇప్పటికే పాఠశాల నిర్మాణం కొరకు పునాదులు వేసామని, పనులు ముందుకు సాగక అక్కడ అస్తవ్యస్తంగా తయారైందని పాఠశాల నిర్మాణం పూర్తయితే ఎంతో మంది నిరుపేదలకు ఉ పయోగపడుతుందని తెలిపారు. అలాగే వసంత్ నగర్, సర్దార్ పటేల్ నగర్, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీలకు సంబంధించి నిర్మాణ పనులకు అడ్డంకి లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, కెపిహెచ్ బి డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, యర్ర నాగేశ్వరరావు, హనుమంతరావు, సాంబశివరావు, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్షిప్ కోసం ఎంపిక చేసిన జట్టు

**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** ముంబైలో ప్రారంభ తేదీ 05.12.2025 నుండి ముగింపు తేదీ 07.12.2025 వరకు జరగనున్న రాబోయే జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ కి ప్రాతినిధ్యం వహించడానికి జట్టును ఎంపిక చేసినందుకు హర్షం తెలియజేస్తున్నారు .

ట్రయల్స్ సమయంలో ప్రదర్శనలను జాగ్రత్తగా పరిశీలించి, అంచనా వేసిన తర్వాత, కింది ఆటగాళ్లు జట్టుకు ఎంపిక చేయబడ్డారు:

రెండు జట్లు ఉన్నాయి :

1.బాలికల బృందం , 2.అబ్బాయిల బృందం వీరి కోచ్ అరుణ్ గౌడ్ -7032586771 మరియు

మేనేజర్: షేక్ జమీల్ -9949970122

తమ జట్టు జాతీయ స్థాయిలో పోటీ చేయడానికి అవసరమైన నైపుణ్యం మరియు దృఢ సంకల్పాన్ని కలిగి ఉందని తాము విశ్వసిస్తున్నాము అని మరియు వారు ఈ ప్రతిష్టాత్మక



ఈవెంట్ కు సిద్ధం అని తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి.కృష్ణారెడ్డి(9849656671)తెలియజేశారు.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు హాజరై పూలమాలలు సమర్పించిన బండి రమేష్,



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి,ఉక్కు మహిళ,దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించారు చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారం తో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసారు ఆమె బలమైన మరియు దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు జాతీయ కాంగ్రెస్ పార్టి తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయాకరణ, హరిత విప్లవం మరియు బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు, 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని బండి రమేష్ అన్నారు ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్ నర్సింహా యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రేమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయీమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్ రాయపాటి, సప్పిడి వినీత్, హరి ప్రసాద్, భరత్, శివ గౌడ్, మోహన్ రావు,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో దివ్యాంగ విద్యార్థులకు పూర్తిగా ఫ్రీ..

**నమస్తే హైదరాబాద్)** దివ్యాంగుల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటాయి. వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టడంతో పాటుగా ఆర్థికంగా, ఆరోగ్య పరంగా వారికి అండగా ఉండేలా చర్యలు, పథకాలు అమలు చేస్తుంటాయి. ఈ క్రమంలోనే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అండగా ఉండేందుకు వారికి అవసరమైన పరికరాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 6 ఏళ్ల నుంచి 18 ఏళ్లు వయసు గల మానసిక వైకల్యంతో బాధపడేవారు.. శారీరక వైకల్యంతో ఇబ్బందులు పడేవారు, వినికిడి లోపం, సెరిబ్రల్ పాల్సీ వంటి సమస్యలతో బాధపడే విద్యార్థులకు పరికరాలు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రత్యేక శిబిరాలను నిర్వహించి వారికి వైకల్య నిర్ధరణ పరీక్షలు నిర్వహించి.. అనంతరం వారికి అవసరమైన పరికరాలు అందిస్తారు. అయితే ప్రస్తుతం దీనిని ఉమ్మడి కర్నూలు జిల్లాలో అమలు చేస్తున్నారు. కర్నూలు జిల్లా సమగ్ర శిక్షా, అలింకో సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపడుతున్నాయి. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. నవంబర్ 24వ తేదీ నుంచి నవంబర్ 29వ తేదీ వరకూ నంద్యాలలో ఈ శిబిరాలు నిర్వహిస్తారు. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకూ కర్నూలు జిల్లాలో శిబిరాల నిర్వహణ ఉంటుంది. ఈ ప్రత్యేక శిబిరాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు నిర్ధరణ పరీక్షలు నిర్వహిస్తారు. అయితే ఏ శిబిరాలను సంప్రదించాలనేది భవిత కేంద్రానికి వెళ్తే చెప్తారని అధికారులు తెలిపారు. ఇక ఈ ప్రత్యేక శిబిరాలకు వచ్చే విద్యార్థులకు, వారి సహాయకులకు రవాణా ఖర్చులు కూడా అందిస్తారు. అలాగే మధ్యాహ్న భోజనం ఖర్చులు కూడా చెల్లిస్తారు. అయితే ప్రత్యేక శిబిరాలకు వచ్చే దివ్యాంగ విద్యార్థులు తమ వెంట ఏడీఐపీ ఫాం, సదరం సర్టిఫికేట్ జిరాక్స్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పీహెచ్‌సీ డాక్టర్ సర్టిఫికేట్, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, యూనిక్ డిజబిలిటీ ఐడెంటిటీ కార్డు వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ధ్రువపత్రాలను స్కాన్ చేసిన అనంతరం.. ప్రత్యేక శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన వాట్సాప్ నంబరుకు పంపించాల్సి ఉంటుంది.

# గీతన్నల రణభేరి పోస్టర్లు ఆవిష్కరణ







**హనుమకొండ 19 నమస్తే హైదరాబాద్** ఈనెల 28న సూర్యాపేటలో తలపెట్టిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభను విజయవంతం చేయాలని గీతా కార్మికులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎంపీ కడియం కావ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు లతో గీతన్నల రణభేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, జీవో 560 ప్రకారం సొసైటీలకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం యాదగిరి గౌడ్, మాజీ అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కోతి సాంబరాజు గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, జనగాని సాయికుమార్ గౌడ్, కారంగుల రవి గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గద్దె అశోక్ గౌడ్, ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి ముంజ విజేందర్ గౌడ్ హసన్పర్తి మండల ప్రధాన కార్యదర్శి మంజ సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న వెలుగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో పూజా సామాగ్రి దుకాణం వేలంపాట



**ఉప్పల్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఈనెల 26 తేదీన 2026- సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కు లైసెన్సు కొరకు ఈనెల 26 వ తేదీ బుధవారం ఆలయ ప్రాంగణంలో బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచినవారు సంబంధించిన షరతులను సమ్మతిని తెలుపుతూ సంతకము చేసినవారు మాత్రమే డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు 10 వేల రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ కాల పరిమితి 01-01-2026 నుండి 31-12-2026 వరకు ఉంటుందన్నారు. బహిరంగ వేలములో పాల్గొనువారు పైన చూపబడిన వేలము డిపాజిట్ సొమ్ము నగదు / డి.డి. రూపమున చెల్లించి పాటలో పాల్గొని దేవస్థానం వారు నిర్ణయించిన ధరకంటే ఎక్కువ పాడాలని, దేవస్థాన సిబ్బంది ఆలయమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు వీలులేదని తెలిపారు. హెచ్చుపాటదారుని డిపాజిట్ సొమ్ము మినహా మిగిలిన పాటదారుల డిపాజిట్ సొమ్ము బహిరంగ వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించ బడుతుందన్నారు. డిపాజిట్ దారుల సమక్షంలో హెచ్చు పాటదారుని పేర పాట కొట్టివేయబడును. హెచ్చుపాటదారుని పేర వేలం కొట్టివేసిన వెంటనే పాట మొత్తంలో సగం సొమ్మును దేవాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. మిగిలిన సొమ్ము 6 నెలలలోపు చెల్లించవలసి ఉంటుంది. అచెల్లించవలసి ఉంటుందన్నారు హెచ్చు పాటదారులు సదరు మొత్తం చెల్లించని యెడల ధరావత్తు సొమ్మును అపరాధము క్రింద జప్తుచేసి రెండవ హెచ్చు పాటదారుని పేరున వేలం నిర్ణయించబడును. (లేదా) తిరిగి బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు. బహిరంగ వేలం దేవాదాయ శాఖ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి యుండును. ఏ కారణము చూపకుండా బహిరంగ వేలము రద్దు చేయుటకు గానీ, వేలం వాయిదా వేయుటకు గాని దేవాదాయ శాఖ అధికారులకు సంపూర్ణ అధికారం కలదని ఈవో శ్రీకాంత్ తెలిపారు. హెచ్చు పాటదారుడు రూ.100 స్టాంప్ పేపరు మీద దేవాలయ కార్య నిర్వహణాధికారికి అదే రోజు అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వవలసి ఉంటుందని, రెండు చెక్కులు, ఆధార్ కార్డును కూడా జతపరచాలని సూచించారు. హెచ్చుపాట దారుడు ఏ కారణముల చేతనైనను సొమ్మును చెల్లించని యెడల చట్టపరంగా (లీగల్) చర్యలు తీసుకోబడును. హెచ్చు పాటదారుడు ధరల బోర్డు (2) తయారు చేసి దేవస్థానంలో ఉంచాల్సి ఉంటుందన్నారు. దేవస్థానము వారు నిర్ణయించిన ప్రదేశములోనే సదరు దుకాణము నిర్వహించాలని, కాలపరిమితి ముగిసిన పిమ్మట సదురు దుకాణం ఖాళీ చేసి దేవస్థానమునకు అప్పగించాలని ఆలయ ఈవో శ్రీకాంత్ వెల్లడించారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కి హెల్త్ కార్డులు ఇవ్వాలి

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు**

**- సమగ్ర సమాచారంతో రండి పరిశీలిస్తాం మంత్రి హామీ**



**హైదరాబాద్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న లక్షలాదిమంది రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కి హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ కు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం నరసయ్యల నేతృత్వంలో వివిధ జిల్లాల ప్రతినిధులు మంత్రిని కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని, రియల్ ఎస్టేట్ కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ జిల్లాలలో, పట్టణ ప్రాంతాలలో, హైదరాబాదు నగర చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని రక్షించడానికి చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు మాట్లాడుతూ సమగ్రమైన సమాచారం నివేదికతో మళ్లీ రాగలరని సూచించారు. అసంఘటితంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు ఏ విధంగా ప్రభుత్వం చేయూతనివ్వడానికి అవకాశం ఉందో ఆలోచిస్తామని ఆయన అన్నారు. గిగా వర్కర్స్ తరహాలో రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కూడా ప్రభుత్వం అండగా ఉండేందుకు అవకాశాలను పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు. అందుకు తగిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల డేటాతో వచ్చి వివరాలు సమర్పించాలని అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు, మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, పెగడ రమేష్ పెద్దపల్లి , వనజ, జైపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మక్బూల్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్, వినోద్ కుమార్ ,కోటరాజు, బసన్న బోయిన రాజేష్ ,దాయేటి శశి తదితరులు ఉన్నారు.



# అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్

**నమస్తే హైదరాబాద్):** ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవా 2025-26 రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన

4లో

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా దేవరుప్పుల మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు 17 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. పేద ప్రజల కోసం అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, భాస్కర్ , ఎల్లయ్య, సంతోష్, ఆకుల సంతోష్, నీలారాపు మహేష్, చింత యాదగిరి,రాములన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు , పాల్గొన్నారు,

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (20.11.2025) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం 10.00 నుంచి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఘట్కేసర్. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్. పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం (20.11.2025) నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 10.00 నుంచి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్జికే బ్లాక్, ఆర్ ఎన్ ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు సింగపూర్ టౌన్షిక్ బ్లాక్స్ ఢీ 2, డి 3, డి 4, సీ2, సి3, ఏ 24 నుండి ఏ 35 వరకు. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.


# 1,20,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల అందచేత



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి నియోజకవర్గం లోని దిల్ కుష్ నగర్, బాలనగర్ డివిజన్ కి చెందిన 1) డి రమేష్ %ూ/ూ% నాంచార్య దాసికి 60,000/-రూపాయల చెక్కు మరియు 2) ఈశ్వరమ్మ భూపతి %ఔ/ూ% భూపతి బాలకృష్ణయ్యకి 60,000/- రూపాయల చెక్కులు మంజూరైనది. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, సప్పిడి భాస్కర్, అయాజ్ ,సుధాకర్, అలీ గోపాల్ చౌదరి ,శివా చౌదరి ,రంగారావు ,హరిప్రసాద్, యాదయ్య, రామకృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఓర్వకల్లు, నవంబరు 19 : రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, వారికోసమే సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లులోని పొదుపు ఐక్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత చెక్కులను విడుదల చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం కేక్ కట్ చేసి రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం, కల్లూరు మండలాలకు చెందిన 27,378 రైతులకు రూ.22,02 కోట్లు రెండో విడత అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను విడుదల చేశామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్నచూపు చూసిందని విమర్శించారు. తాము రైతు సంక్షేమమే ధ్యేయంగా అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్పథకాల్లో భాగంగా రైతులు నష్టపోకూడదన్న లక్ష్యంతో అన్నదాత సుఖీభవ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పంట సాగు పెట్టుబడికి రైతులు ఇబ్బందులు పడకుండా రూ.20వేలు ఇవ్వడం హర్షణీయమన్నారు. నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఏడీఏ రాజశేఖర్, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ, నాలుగు మండలాల సొసైటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## మల్లాపూర్ లో పనిచేయని హైమాస్ట్ లైట్ల మరమ్మతులు చేయించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ మెయిన్ రోడ్లపై గత కొన్ని రోజులుగా పనిచేయని హైమాస్ట్ దీపాల మరమ్మతుల పనులను గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బుధవారం బాగు చేయించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో హైమాస్ట్ టు లైట్ల మరమ్మత్తులు ప్రారంభం అయ్యాయి, ఈ సందర్భంగా మరమ్మతుల పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అధికారులతో కలిసి స్వయంగా పరివేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డి ఈ. రవీంద్ర ,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,సాయిగారు,రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టపర్తిలో ప్రధాని.. సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల



**నమస్తే హైదరాబాద్ :** పుట్టపర్తిలోని ప్రశాంత నిలయంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశాంత నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ తదితరులు హాజరయ్యారుఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ సత్య సాయి బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ఆవిష్కరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సత్య సాయితో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి విశ్వసించారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారుఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళతారు అక్కడ ఆయన దక్షిణ భారత సహజ వ్యవసాయ శిఖరాగ్ర సమావేశం-2025ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో, దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా విలువైన పీఎం-కిసాన్ 21వ విడతను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అనంతరం ఆ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగిస్తారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్

బహిరంగ సభలో పాల్గొన్నారు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ రైతులతో కలిసి భోజనం చేసిన అనంతరం ఆయన నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు ల వర్చ్యువల్ ప్రశాంగాలను ఎల్ఈడి స్క్రీన్ పై వీక్షించారు . అనంతరం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కింద తాడికొండ నియోజకవర్గంలో 26,405 మంది రైతులకుగాను మంజూరైన 18 కోట్ల 23లక్షల 25వేల రూపాయల చెక్కును, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,రైతులతో కలిసి విడుదల చేశారుచ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉప్పల్ లో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో





**ఉప్పల్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఎం డి తోఫిక్ ,కంది ఆగి రెడ్డి ,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బిక్కుమాల అంజయ్య గుప్తా ,కృష్ణ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,లింగంపల్లి రామకృష్ణ ,లూకాస్ ,,జలీల్ పాషా,చిల్కానగర్ ,ఉప్పల్ ,రామంతాపూర్ హబ్సిగూడ ,నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ , ఎండీ. రఫిక్,బాకారం లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ జలీల్ పాష,గణేష్ నాయక్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ,కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్,బొట్టు రాజేష్,పాశికంటి నాగరాజు,బొక్క సురేష్ ,సుంకు శేఖర్ రెడ్డి,సంధ్య రాణి,మంచాల రఘు,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సేటు,జిత్తు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,పకీర్, బోడిగే మల్లేష్,అన్వార్ పాషా,ఆఫ్జాల్ భాయ్, అఫ్రోజ్,రాజన్న,రాజి రెడ్డి, నాగేశ్వర్ రావు, సుధాకర్,ముత్యాల బాబు,మిట్టు,నాగమల్లయ్య, కాశీం,అంబికా,సంధ్యా రాణి,గాయత్రి, శోభ,సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్,కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ ,సాయికుమార్ ,బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, తూర్పాటి జంగయ్య జగదీష్ శ్రవణ్ కుమార్ టైల శ్రీను బాలాజీ రాము గౌడ్ పల్లె రమేష్ రామ గౌడ్ శేఖర్ పిట్టల సాయిలు అమరేశ్వరి గీత విజయ శోభ బండారి జజ్యోతి గారు,సాయిలు, రాముగౌడ్,సురేందర్,శేఖర్,తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి, ఖాయం భాయ్,మహేష్ యాదవ్,రాఘవేంద్ర ప్రసాద్,ఎం డి జావీద్,సాయి,లక్ష్మి నారాయణ,

వి. మహేష్ యాదవ్,క్రాంతి,చందు నాయక్,షరఫుద్దీన్ మోహమ్మద్, ఆజీమ్,మోహమ్మద్ యూసుఫ్,నర్సింగ్ రావు,,చలక నరేష్,మధుసూదన్ చారి,బాలరాజు,వెంకట్ రెడ్డి,అనిత,సోమ్ బాలమణి,రేణుక, సుశీలమ్మ, అశ్విని, నాని చిన్ని,భారత్అమ్మ,లీలావతిడివిజన్ యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్ .సి .సెల్ ,బి.సి.సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షణ.. స్వామివారి సేవలో పులకించిపోయిన భక్తులు





**ఉప్పల్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం మాస శివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మికతతో పులకించిపోయింది. భక్తుల శివనామస్మరణతో వెలుగు గుట్ట దేవాలయం మారుమోగింది. కార్తీక నూనం పురస్కరించుకొని ఉప్పల్ హబ్సిగూడ ప్రాంతంలోని వెలుగు గుట్ట దేవాలయంలో ప్రత్యేక షాజలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మాస శివరాత్రి పురస్కరించుకొని వెలుగు గుట్ట ముల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణం భక్తుల కోలాహలం మధ్యన భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో, పాదరక్షలు లేకుండా అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణం చేసి భక్తిలో పులకించి పోయారు. "ఓం నమః శివాయ" భగవన్ నామస్మరణతో పూజలు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈ.ఓ. పెద్ది గారి శ్రీకాంత్, అర్చకులు ఫణిశర్మ, ఉప్పల్ ఇన్స్పెక్టర్ కె భాస్కర్, ఎస్సై చాడ సమతా రెడ్డి, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,నేతలు బొప్పనపల్లి సుధాకర్రెడ్డి, గణేష్ నాయక్, ఆకారప అరుణ్ పటేల్, కంది శ్రావణ్ రెడ్డి. విజయకుమార్, మురళి, రాజన్న, కరిపే ఆనిల్ పాల్గొన్నారు.కార్తీకమాసం సందర్భంగా మంగళ వారం రాత్రి మాస శివరాత్రి పురస్కరించుకొని ఉప్పల్ వెలుగు గుట్ట చుట్టూ స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎంతో ప్రీతికరమైన ఈ పరమ పవిత్రమైన ఈ కార్తీక మాసమున భక్తుల కొంగు బంగారమైన వెలుగు గుట్ట కు గిరిప్రదక్షిణ చేయడం ద్వారా గత జన్మల చెడు కర్మలన్నీ తొలగిపోయి కోరికలు నెరవేరుతాయని, మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తుంటారు. గిరిప్రదక్షిణ వలస సకల కర్మలు, గ్రహ, మరిద్ర్య దోషములు తొలగి అష్ట ఐశ్వర్యాలు , మోక్షము కలిగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధిస్తుందన్నారు. అన్ని కొరికలు నెరవేరునని, భక్తులు ఇట్టి మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణంలో పాల్గొని వరమేశ్వరుని కృపను పొందారు. గిరి ప్రదక్షణలో పాల్గొన్న విశేష భక్తులకు నాయకులకు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ ఈవో పెద్దిగారు శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


## వైద్య విద్యను ప్రభుత్వమే అందించాలి



**నమస్తే హైదరాబాద్ :** వైద్య విద్య ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణం ఎనిమిదో వార్డులో కోటి సంతకాల సేకరణలో భాగంగా కందుకూరు పట్టణంలో సంతకాలనుసేకరించారు జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జంగిలి.సుబ్బారావు, ముప్పవరపు కోటేశ్వరరావు, ముప్పవరపు అంకయ్య, నూతలపాటి హరీష్, సి. హెచ్. శ్రీను, యం. శరత్ తదితరులు వున్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్.. నిందితుల బెయిల్ రద్దు

**నమస్తే హైదరాబాద్ :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగ్గురు నిందితులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డికి ఏసీబీ కోర్టు ఇచ్చిన డీఫాల్ట్ బెయిల్‌ను న్యాయస్థానం రద్దు చేసింది. వీరి బెయిల్ రద్దుకు సీఐడీ వేసిన పిటిషన్‌ను కోర్టు అనుమతించింది. ఈ నెల 26వ తేదీలోపు జడ్జి ఎదుట ముగ్గురూ సరెండర్ కావాలని ఆదేశించింది.



# నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రేటర్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి. కర్ణన్ ని బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు.ప్రధానంగా రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు, అన్నపూర్ణ కాలనీకి ఆనుకొని ఉన్న హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు యొక్క బఫర్ జోన్ లో థీమ్ పార్క్ నిర్మాణం,ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుటకై, పటేల్ కుంట చెరువు పక్కనుండి కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సివర్ లైన్ డైవర్షన్ పనులు ఇంకో పది శాతం మిగిలి ఉన్నాయని తొందరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ జోనల్ కమిషనర్ కి ఫోన్ లో అన్ని సమస్యలు పరిష్కరించాలని సూచించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ కు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదమరిస్తే అంతే సంగతులు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని పామురు రోడ్ నుంచి సింహాద్రి నగర్ రోడ్డుకు ఏర్పాటుచేసిన కల్వర్ట్ స్లాబు పైభాగమున రంధ్రము పడి రాకపోకలను చేయాలంటే ప్రజలు, వాహన చోదకులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇక్కడే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రాకపోకలు చేస్తుంటారు. వైద్యశాలలు, దుకాణాలు, తదితర వాటికి ప్రతినిత్యం పదుల సంఖ్యలో రాకపోకలు చేస్తుంటారు. రాత్రి వేళలలో నిర్మిస్తున్న పాద చారులు రాకపోకలనుచేసే సమయంలో రంధ్రమును గమనించకుండా ప్రమాదవశాత్తుపడి పలువు రికి గాయాలైన సంఘటనలు అనేకము ఉన్నాయి. స్లాబుపై సిమెంటు పలకను ఏర్పాటు చేయడానికి మున్సిపల్ సిబ్బంది తెచ్చి పక్కనే ఉంచారు. ప్రమాదాలో జరిగిన తర్వాత అధికారులు చింతించిన ప్రయోజనం ఉండదు. ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహి%శీ%చవ లసివస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు స్లాబు పైన సిమెంటు పలకను ఏర్పాటు చేసి వాహనాలు రాకపోకలు చేసే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# బారతీయ మజ్దూర్ సంఘ్ డిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనవిజయం

*– బి. ఎం. ఎస్. కనివిని ఎరుగని రీతిలో ఘనవిజయం. సాదించింది.*





**ఉప్పల్, నవంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** బి ఎం ఎస్ కార్మికులకు చేసినటువంటి పనులను గుర్తించి 14 సంవత్సరాల తరువాత కూడ 4 అగ్రిమెంట్ల చేసిన కార్మికుల మధ్యలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా ( బి.ఆర్.టి.యు) పైన 11 ఓట్లు మెజారిటితో ఘన విజయం సాదించింది. కార్మికులకు మెరుగైన అగ్రిమెంట్స్, కార్మికుల సంక్షేమ ఫలితాలు, కార్మికుల హక్కులు కాపాడడం వలన కార్మికులు బి ఎం ఎస్. కు తిరుగులేని పట్టం కట్టడం జరిగింది.రాబోవు కాలంలో కార్మికులకు మెరుగైన ఒప్పందం చేసి కార్మికుల పక్షాన ఎల్లవేళల ఉంటామని బిఎంఎస్ తెలియచేసింది.ఈ సంబరాలలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, బిజెపి నాయకులు.విజయం సాధించిన సభ్యులు యాదగిరి, సంపత్, జల్లా సతీష్, కదీర్, వెంకటయ్య, సాధయ్య , మహేష్ ఆగయ్య పున్నమి వెంకటేష్ దశరథ్, జహంగీర్, ప్రకాష్, కె. విజయ్ కుమార్, శ్రీకాంత్, బిక్షపాతి బాలరాజ్ భాగ్య, ఎసమ్మ, అరుణ, భాగ్యమ్మ,అభిషేక్,అనురాధ,రమ, స్వరూప, నాగమణి,ఆండాల్, ఎన్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి!

**నమస్తే హైదరాబాద్ :** సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ ఎం.శోభ జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 13వ తేదీన కందుకూరు కోర్టు నందు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలను చేపట్టవలసిందిగా కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం .శోభ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రెవెన్యూ, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులు ఎక్కువ కేసులు పరిష్కారమయేందుకు చూడాలని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కం మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ తెలిపారు. కోర్టుల వరకు వెళ్ళని ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించు కోవలసినదిగా తెలియజేశారు. కోర్టులోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు. డిసెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కందుకూరు కోర్టులో జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశమును కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసులునుత్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు.

# సాంకేతికతను అంది పుచ్చుకోవాలి..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** ,రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు అన్నారు. ఓవి రోడ్ లో ఉన్న సమీపంలోని సిటిఆర్ఐకృషి విజ్ఞాన కేంద్రంలో పీఎం కిసాన్ యోజన , రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమానికిఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపన్యాసాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు, అధికారులతో కలిసి వీక్షించారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్క రైతుకు రూ 5000 రూపాయలు చొప్పున రైతు భరోసా నిధులు ఇస్తున్నారని తెలిపారు. పీఎం కిసాన్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ.2000 లను విడుదల చేసిందన్నారు. రెండో విడతగా మొత్తం రూ7000 లను రైతులు ఖాతాలు నేరుగా జమ చేయడం పట్ల ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలకునియోజకవర్గ రైతుల తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గం లో 32 వేల మంది రైతులకు రూ 21.46 కోట్ల లను విడుదలయ్యాయని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. రైతు రథం పేరుతో మంజూరు చేసిన ట్రాక్టర్లు ఇప్పటికీ వైసీపీ నేతల ఇళ్ల వద్దనే ఉన్నాయని అన్నారు. రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయకుండా మోసం చేశారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టి తగ్గించిందని గుర్తుచేశారు. యూరియా కొరత లేకుండా, సకాలంలో రైతులకు అందేలా చర్యలను తీసుకున్నామని చెప్పారు. ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా వినియో గించవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేలా పంటలు సాగు చేయాలన్నారు. పాతతరం పద్ధతుల్లో కాకుండా, టెక్నాలజీని అందిపుచ్చుకొని వ్యవసాయం చేస్తే రైతులకు లాభాలను వస్తాయని సూచించారు. శాస్త్రవేత్తలు చెబుతున్నట్లుగా కొత్త విత్తనాలు, సేంద్రియ ఎరువులను వాడాలని కోరారు. రైతులకుభోజన సదుపాయాలు కల్పించడంతోపాటు వారి మధ్యలో కూర్చుని కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ సైంటిస్టులు వరప్రసాద్, అనురాధ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కె.వి శేషారెడ్డి, 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు బాబు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాద్, నియోజకవర్గంలోని ఆయా మండలాల రైతులు, మండలాల పార్టీ రైతు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం



**నమస్తే హైదరాబాద్ :** నారా భువనేశ్వరి నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం శివపురం వద్ద ఇంటికి చేరుకున్నారు. బెంగళూరు నుంచి శాంతిపురం చేరుకున్న ఆమెకు ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం తదితరులు స్వాగతం పలికారు. త్వరలో గుడిపల్లి మండలంలోని ద్రవిడ వర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి, అలీఫ్ మహిళా పారిశ్రామికవేత్తలతో సమావేశంలో పాల్గొంటారు.

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు: ఎమ్మెల్యే ఏలూరి



**నమస్తే హైదరాబాద్ :** రైతు జీవితానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్' పథకాలు వేలాది కుటుంబాలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మార్కెట్ యార్డ్‌లో అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముచ్చటించారు.రైతే రాజు నినాదం నిజం చేస్తున్న కూటమి సర్కార్ చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నిజమైన అండ అని గత ప్రభుత్వం చేసినట్లుగా కేవలం పేరుకు భరోసాలు ఇవ్వకుండా, నేరుగా రైతు చేతికి సాయం అందించడమే మా ధ్యేయం" అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.రైతే రాజు నినాదాన్ని కూటమి సర్కార్ నిజం చేస్తుందన్నారు.

రైతులకు మినీ ట్రాక్టర్ అందజేత

సబ్సిడీపై రైతుకు మినీ ట్రాక్టర్ అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా ట్రాక్టర్ నడిపారు.జొన్నతాలి గ్రామానికి చెందిన రైతు జాంద్రజుపల్లి యేసునాదం కి మినీ ట్రాక్టర్ ను సబ్సిడీలో అందించినట్లు తెలిపారు.రూ.5,24,879 విలువ కలిగిన ట్రాక్టర్ ను, రూ. 2,45,000 సబ్సిడీని ప్రభుత్వం అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.మొక్కజొన్న పంటకు మద్దతు ధర ఉందని, రైతులు అధైర్య పడకుండా సాగు చేయాలన్నారు.

రైతు బాగుంటేనే దేశం... నియోజకవర్గంలో 37,861 మంది రైతులకు గాను, రూ.25.83 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా లబ్ది జరిగిందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుఖీభవబిపీఎం కిసాన్ పథకం ఇవ్వటం జరిగిందని, ప్రభుత్వం ఎంతో పవిత్రంగా బాధ్యతగా ఈ ప్రోగ్రాం చేస్తుందని తెలిపారు.రైతుల కష్టాలు కొంతైనా తీర్చేందుకు రైతులకు చెదోడు వాదోడుగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అందువల్లే రూ.100 కోట్ల విలువ చేసే పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చొరవ చూపారని ఎమ్మెల్యే ఏలూరికి తెలిపారు. ఇంకా మిగిలిన కొంత పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గోడౌన్ లలో ఖాళీ లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు దిశగా అడుగులు... రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ పంటకు బంగారు భవిష్యత్తు ఉంటుందని... అందుకు మార్టూరు, బల్లికురవ మండలాలు ఈ పంటకు అనుకులంగా ఉన్నాయన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మార్టూరు మండలానికి ఆయిల్ ఫామ్ పంటకు ప్రోత్సహకం ఇచ్చేలా అనుమతులు ఇచ్చిందన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలు ఇవ్వటంతో పాటు,90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇవ్వటం,50 శాతం ట్రాక్టర్ సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, వ్యవసాయ అధికారులు రికార్డ్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.రైతు ఒక్కరు కూడా నష్టపోకుండా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్క్ఫెడ్ డిఎం కరుణ శ్రీ, ఏడీఏలు సుదర్శన్ రావు, ప్రవీణ , ఎంఆర్ఓ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ చైర్మన్ హనుమంతరావు దాసరి, నాయకులు ఆదినారాయణ రజాక్ జనార్ధన్, ఫారుక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రైతులకు అలర్ట్.. అన్నదాత సుఖీభవ డబ్బుల విడుదల



**నమస్తే హైదరాబాద్ :** ఏపీ రైతులకు శుభవార్త. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత డబ్బులను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. వైఎస్సార్ కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో జరిగిన కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను విడుదల చేశారు. పెండ్లిమర్రి పర్యటనలో భాగంగా చంద్రబాబు మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులను రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి విడుదల చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని 47 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసింది. ఒక్కో రైతుకు రూ.7000చొప్పున జమ చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000 కాగా.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 అందిస్తోంది.

మరోవైపు అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల నేపథ్యంలో.. రైతులు తమకు డబ్బులు అందాయో లేదో, ఏ బ్యాంకుకు పడ్డాయనే దానిపై స్టేటస్ చెక్చేసుకోవచ్చు. ఇందుకోసం https://annadathasukhibhava.ap.gov.in/ వెబ్‌సైట్‌కు వెళ్లాలి. వెబ్‌సైట్లో Know Your Status అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత ఆధార్ కార్డు నంబర్ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు నంబరు, కాప్చా ఎంటర్ చేసిన తర్వాత..సెర్చ్ బటన్ నొక్కాలి. అనంతరం వివరాలు కనిపిస్తాయి. అర్హులై ఉంటే ఆ రైతు పేరు జిల్లా, మండలం, గ్రామం వివరాలు కనిపిస్తాయి. అలాగే పథకం స్టేటస్ గురించి సమాచారం అక్కడ ఉంటుంది.

రైతులు ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేశారా, లేదాఅనే వివరాలు కూడా తెలుస్తాయి. అలాగే అన్నదాత సుఖీభవ డబ్బులు ఏ బ్యాంక్ ఖాతాలోకి పడ్డాయనే వివరాలు కూడా తెలుస్తాయి. మరోవైపు పీఎం కిసాన్ యోజనతో కలిసి అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తొలివిడత కింద రూ.7000, రెండో విడత కింద రూ.7000 అందించారు. మూడో విడత కింద రూ.6000 రైతుల బ్యాంక్ ఖాతాల్లో 2026 జనవరి ఆఖరు లేదా ఫిబ్రవరి నెలలో జమ చేసే అవకాశం ఉంది. ప్రతి నాలుగు నెలలకు ఓ సారి కేంద్రం పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల చేస్తుంది. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేస్తోంది.

# సచిన్ టెండూల్కర్ ను కలిసిన లోకేశ్



**నమస్తే హైదరాబాద్ :** మంత్రి నారా లోకేశ్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. సచిన్‌ను కలవడం ఒక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భేటీలో క్రికెట్, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి, శ్రీ సత్యసాయి బాబా బోధనలు వంటి పలు అంశాలపై చర్చ జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా క్రికెట్ ఆటలో కాలక్రమేణా వచ్చిన మార్పులు, సచిన్ అద్భుతమైన కెరీర్‌కు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇరువురూ పంచుకున్నట్లు లోకేశ్ వెల్లడించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలను, ముఖ్యంగా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సచిన్‌కు వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రస్తావించినట్టు తెలిపారు.శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన జీవితం, బోధనలు, మానవాళికి ఆయన అందించిన నిస్వార్థ సేవ గురించి కూడా తాము మాట్లాడుకున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రతికూలతను ఎదుర్కొంటేనే విజయం

**నమస్తే హైదరాబాద్ :** కుప్పం/గుడుపల్లె, నవంబరు 19 ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదురొడ్డి నిలడితేనే విజయం సొంతమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి విద్యార్థులకు సూచించారు.కుప్పం నియోజకవర్గ పర్యటనలో తొలి రోజైన బుధవారంనాడు ఆమె ద్రావిడ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. కొద్దిసేపు విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన అనంతరం వారినుంచి ప్రశ్నలను ఆహ్వానించారు. పలువురు విద్యార్థులు దీనిపై ఉత్సాహంగా స్పందించి, ఆమెపై ప్రశ్నలను సంధించారు. ప్రశ్నలన్నింటికీ భువనేశ్వరి ఓపిగ్గా, దీటుగా సమాధానం ఇచ్చారు. సీఎం చంద్రబాబులో మీకు నచ్చిన నాయకతవ్వ లక్షణం ఏమిటని విద్యార్థులు ప్రశ్నించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు సహనం కోల్పోకుండా, సమస్యను చక్కగా విశ్లేషించుకుని కార్యాచరణకు పూనుకునే లక్షణం తనకు ఎంతో ఇష్టమన్నారు. అలాగే అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని, సేవారంగమే సామాజిక రంగానికి బాటలు వేస్తుందని మరో విద్యార్థి అడిగిన ప్రశ్నకు స్పందించారు. ఫలితం ఆశించకుండా సామాజిక సేవ చేయాలన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం, సమయ పాలన వంటి ఉత్తమ లక్షణాలు కలిగిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు నుంచి తాను ఎంతో ప్రేరణ పొందానని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.ఒకరికొకరు సహకరించుకోవడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు. విద్యార్థులు మొదట చదువుపైన దృష్టిపెట్టి కర్తవ్యం నిర్వహించాలని, అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఉద్బోధించారు. పురుషులలో లేని, సహజమైన సహనశక్తి స్త్రీలకు సహజంగానే




సంక్రమిస్తుందన్న భువనేశ్వరి, అందువల్లనే స్త్రీలు అన్ని పనులనూ సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం కలిగి ఉంటారని పేర్కొన్నారు. చంద్రబాబు మిన్నువిరిగి మీదపడ్డా చలించరని, ప్రతికూల పరిస్థితులను సైతం తనకు అనుకూలంగా మలచుకోవడంలో ఆయన చూపించే చొరవ తనకు బాగా నచ్చిన లక్షణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, కడా పీడీ వికాస్ మర్మత్,పీకేఎం ఉడా చైర్మన్ సురేశ్‌బాబు, ద్రావిడ వర్శిటీ వీసీ దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగుల ఆందోళన

**ఉత్పత్తి ఆధారిత వేతనంపై**

**రీజనల్ లేబర్ కమిషనర్‌ను ఆశ్రయించిన కార్మిక సంఘాలు**

**యాజమాన్యం ఉత్తర్వుల రద్దుకు డిమాండ్**

**నమస్తే హైదరాబాద్ :** స్టీల్‌ప్లాంటు యాజమాన్యం ఇకపై ఉత్పత్తి ఆధారంగా ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు ఇస్తామని ప్రకటించడంపై కార్మిక సంఘాలు న్యాయపోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే రీజనల్ లేబర్ కమిషనర్‌ను ఆశ్రయించి చట్టానికి విరుద్ధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని, వెంటనే ఆ ఉత్తర్వుల రద్దుకు ఆదేశించాలని డిమాండ్ చేశాయి.

బకాయిలు అడిగితే...

స్టీల్ ప్లాంటు కార్మికులకు గత ఏడాదికాలంగా సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. 2024 సెప్టెంబరు నుంచి సగం జీతాలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించింది. అప్పటివరకూ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు కోరిన సంఘాలు.. వాటిని పక్కనపెట్టి నెలనెలా జీతాలు ఇస్తే చాలు అనే స్థితికి వచ్చాయి. ఆందోళనలు ఉధృతం చేయడంతో ఆ తరువాత 65 శాతం, 75 శాతం జీతాలు ఇచ్చారు. మళ్లీ ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 100 శాతం ఇస్తున్నారు. కేవలం రెండు నెలలు ఇచ్చి ఇప్పుడు ఉత్పత్తి ఆధారంగా ఇస్తామని ప్రకటించారు. ఈ ఏడాది ఆగస్టు వరకు లెక్క చూసుకుంటే ఉద్యోగులు, కార్మికులకు 355 శాతం జీతాలు అంటే సుమారుగా రూ.350 కోట్ల బకాయిలు ఉన్నాయి. వాటిని విడుదల చేయాలని కోరుతుంటే...నవంబరు నుంచి ఎంత ఉత్పత్తి తీస్తే అంతే జీతాలు అని ప్రకటించారు. దీంతో పుండు మీద కారం రాసినట్టు అయింది.

దేశంలో ఎక్కడా లేదు

ఉత్పత్తికి అనుగుణంగా జీతాలు ఇచ్చే విధానం దేశంలో ఏ స్టీల్‌ప్లాంటులోనూ లేదు. పైగా ఇక్కడ పూర్తిస్థాయి ఉత్పత్తితో ప్లాంటును నడిపేందుకు అవసరమైన వనరులు యాజమాన్యం వద్ద లేవు. యంత్ర పరికరాలు అందుకు అనుగుణంగా లేవు. నిర్వహణ పనులు ఆపేశారు. అనేక విభాగాలు మరమ్మతుల్లో ఉన్నాయి. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో మంగళవారం బెల్ట్ తెగిపోయింది. దానివల్ల మూడు రోజులు ఉత్పత్తి నిలిచిపోయే అవకాశం ఉంది.

డిమాండ్‌లతో కూడిన

బ్యాడ్జీలు ధరించిన ఉద్యోగులు

నేడు, రేపు ధర్నాలు

ఉత్పత్తి ఆధారిత జీతాలపై యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులను విరమించుకోవాలని, ఇంకా పలు డిమాండ్‌లతో కూడిన బ్యాడ్జీలు ?ధరించి ఉక్కు ఉద్యోగులు బుధవారం విధులకు హాజరయ్యారు. ఉత్పత్తితో వేతనాలను ముడిపెట్టవద్దని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలనే డిమాండ్‌లతో కూడిన బ్యాడ్జీలు ధరించారు. యాజమాన్యం తీరుకు నిరసనగా గురువారం ప్లాంటు బీసీ గేటు ముందు, శుక్రవారం జీవీఎంసీ ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపడతామని ఉక్కు పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ధర్నాలో భారీగా ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# నేడు తిరుమలకు రాష్ట్రపతి రాక



**నమస్తే హైదరాబాద్ :** తిరుమల, తిరుపతి(కలెక్టరేట్/నేరవిభాగం), నవంబరు 19 : శ్రీవారి దర్శనార్థం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం తిరుమల రానున్నారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద ఆమెకు స్వాగతం పలికేందుకు గవర్నర్ రావాల్సి ఉన్నా.. చివర్లో ఆయన రద్దయింది. దీంతో హోంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు.. పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ అధికారులు స్వాగతం పలకనున్నారు. ఒడిశా నుంచి రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం 4గంటలకు రేణిగుంటకు చేరుకుంటారు. రోడ్డు మార్గాన 4.30గంటలకు తిరుచానూరుకు వచ్చి పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. 5.20 గంటలకు బయలుదేరి తిరుమలకు వెళ్లి పద్మావతి అతిథి గృహంలో బస చేస్తారు. శుక్రవారం ఉదయం 9.20గంటలకు వరాహస్వామిని. ఆ తర్వాత శ్రీవారి ఆలయానికి చేరుకుని మూలమూర్తిని దర్శించుకుంటారు. 11 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాదుకు బయలుదేరతారు.

భారీ భద్రత: విజయవాడలోని ఓ ఇంట్లో మావోయిస్టులను అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలతో రాష్ట్రపతి పర్యటనకు భారీ భద్రత ఏర్పాటు చేశారు. డీఐజీ షిమోషీ నేతృత్వంలో ఎస్పీ సుబ్బరాయుడు, ఐదుగురు అదనపు ఎస్పీలు, 9 మంది డీఎస్పీలు, 50 మంది సీఐలు, 100 మంది ఎస్ఐలు, 300 మంది పోలీసులు, రోడ్డు ఓపనింగ్ పార్టీలు, రోప్ పార్టీలు, బాంబు, డాగ్ స్క్వాడ్‌లు, పారా మిలటరీ దళాలు, రిజర్వు బలగాలు, ఏరియా డామినేషన్ పార్టీలను బందోబస్తు నిమిత్తం నియమించారు.

# ఆ ఐరిస్ స్కానర్లు వెనక్కొస్తాయా?



**నమస్తే హైదరాబాద్ :** చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 19 :వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ సరుకుల పంపిణీ కోసం ఎండీయూ ఆపరేటర్లకు సరఫరా చేసిన ఐరిస్ స్కానర్లను వెనక్కు తీసుకోవడం అధికారులకు తలనొప్పిగా తయారైంది.రేషన్ డీలర్ల స్థానంలో ఎండీయూ ఆపరేటర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి రేషన్ సరుకులను అప్పట్లో పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎండీయూ ఆపరేటర్ల వ్యవస్థ స్థానంలో రేషన్ డీలర్ల ద్వారా సరుకుల పంపిణీ చేపడుతున్న విషయం తెలిసిందే.వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని 1379 చౌకదుకాణాలకు 336 ఎండీయూ వాహనాలను ఏర్పాటు చేసి ఐరిస్ స్కానర్లను అందించారు. వాటిని వెనక్కివ్వాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ఎండీయూ ఆపరేటర్లను కోరినా ఇప్పటివరకు 275 స్కానర్లు మాత్రమే అధికారులకు చేరాయి. మిగిలిన 61 ఏమయ్యాయో తెలియడం లేదు. వెనక్కురాని స్కానర్లను ఈ నెలాఖరులోగా తెప్పించాలంటూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు రావడంతో అధికారులు ఎండీయూ ఆపరేటర్లను వెతికే పనిలో పడ్డారు. కొందరు ఆపరేటర్లు బాధ్యత లేకుండా వాటిని మూలపడేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. వెనక్కివ్వకుంటే ఒక్కో ఐరిస్ స్కానర్‌కు రూ.6400వంతున వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. చాలామంది ఆపరేటర్లు తాము స్కానర్లను డీలర్లకు ఇచ్చేశామని చెబుతున్నారు. కొంతమంది వీఆర్వోలకు ఇచ్చేశామంటున్నారు.అయితే బాధ్యత ఎండీయూ ఆపరేటర్లదే కాబట్టి డబ్బులు అతడే కట్టాల్సి వుంది. గతంలో ఎండీయూ ఆపరేటర్లకు వాహనానికి పదిశాతం లబ్ధిదారుడి వాటాతో వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేశారు. నాలుగున్నరేళ్లగా ఈఎంఐలు చెల్లించిన ఆపరేటర్లు మిగిలిన మొత్తాన్ని ఆయా కార్పొరేషన్ల ద్వారా బ్యాంకులకు చెల్లించి వాహనానికి క్లియరెన్స్ పొందాల్సి వుంది.దీంతో వాహనాలకు బ్యాలెన్స్ ఈఎంఐలు కట్టించుకునేటప్పుడే ఐరిస్ స్కానర్లు వెనక్కివ్వని ఎండీయూ ఆపరేటర్లనుంచి రూ.6400వంతున వసూలు చేయాలని బ్యాంకర్లకు డీఎస్వో లేఖలు రాశారు.మరి ఈ ప్రయత్నం ఎంతవరకూ ఫలిస్తుందో వేచిచూడాల్సి వుంది.



# మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పథకము..

## బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయూరాలు కె. ద్వారకా రాణి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకంను మెనూ ప్రకారం విద్యార్థినులకుఅందిస్తున్నామని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయూరాలు కె. ద్వారకా రాణి అన్నారు.పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నులను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.రుచి, నాణ్యత, శుచి కరమైన రాగి జావ, కోడిగుడ్లు,తదితరవాటిని పరిశుభ్రమైన వాతావరణంలో పరిశుభ్రతతో ఆహార పదార్థాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజు భోజనాన్ని తయారు చేసే సమయంలో భోజన నిర్వాహకులకు పలు సూచనలను తెలియజేస్తున్నామని వివరించారు. అన్నము, ఆయా కూరగాయల కూర, వేరుశనగ చిక్కులను బుధవారం అందించామని తెలియజేశారు. ఎస్సీ, బిసి వసతి గృహాల వార్డెన్లు రమాదేవి, కుస్సేన్ మాట్లాడుతూ బుధవారం రాత్రి భోజనం చేశారని చెప్పారు. ఆరోగ్యంతో వారు పేర్కొన్నారు.







**నమస్తే హైదరాబాద్ :** బాలలపై లైంగిక వేధింపులకు బాల్యవివాహాలు జరిగిన బాలల హింసకు గురిచేసిన,తీవ్రమైన చర్యలు ఉంటాయని చట్టం లు గురిచేసిన తీవ్రమైన చర్యలు ఉంటాయని చట్టం చాలా కఠినంగా ఉందని, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా కొణిజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో బాలలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది దినేష్ కుమార్ మాట్లాడుతూ బాలలఅక్రమ రవాణా నిర్మూలన కొరకు బాల కార్ నిర్మూల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలలేఖ హక్కుల పరిరక్షణ కోసం వారి యొక్క అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగిన బాలలపై లైంగిక వేధింపులు జరిగిన బాలకారంగా వ్యవస్థ ఉన్న వెంటనే చైల్డ్ లైన్ 1098 కి గాని పోలీస్ టోల్ ఫ్రీ 112 గాని సమాచారం అందించాలని ప్రతి బాలలకి జీవించాకు రక్షణ పొందే హక్కు భాగస్వామ్యం పొందే హక్కు అభివృద్ధి చెందేహక్కు ఉందని వారు హక్కులకు భంగం కలగకుండా మనం అందరం కృషి చేయాలని పేర్కొన్నారు విద్యార్థులు చిన్నదశ నుంచి కష్టపడి మంచి విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బారావు కౌన్సిలర్ కుమారి సోషల్ వర్కర్ పి అనిత, వీరాంజనేయులు అవుట్రిచ్ వర్కర్స్ సామ్యూల్ అంగన్వాడీ టీచర్స్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.....

## ప్రతి ఎకరాకు నీరందించి ఏపీని కరవు రహితంగా మారుస్తామని ప్రకటన



ఎన్ని సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సరే, రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్ కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక' నుంచి 'అన్నదాతా సుఖీభవ' పథకంలో భాగంగా పీఎం కిసాన్ రెండో విడత నిధులను ఆయన రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, నీటిపారుదలపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.గత జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమానికి కమలాపురం వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఉత్సాహం అద్భుతమని గుర్తుచేసుకున్నారు. ఇప్పటికీ వారిలో అదే ఉత్సాహం కనిపిస్తోందని కొనియాడారు. కడప గడ్డపై మహానాడును విజయవంతం చేసి తెలుగుదేశం పార్టీ సత్తాను నిరూపించారని స్థానిక నేతలను, కార్యకర్తలను అభినందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలుపై కొందరు సందేహాలు వ్యక్తం చేసినా, వాటన్నింటినీ 'సూపర్ హిట్' చేసి చూపించామని అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసానికి గురైంది. అయినా, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని చంద్రబాబు తెలిపారు.వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక పద్ధతులు అలవర్చుకోవాలని సీఎం సూచించారు. "నేనూ రైతు బిడ్డనే. మా నాన్నకు పొలం పనుల్లో సాయం చేసేవాడిని. పాత పద్ధతుల్లోనే సాగు చేస్తామంటే నష్టాలు తప్పవు. డిమాండ్ ఆధారిత పంటలు పండించాలి. మన పంటలను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది" అని ఆయన అన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పంచసూత్రాలను పాటిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే తాను పొత్తు రాజకీయాలు చేశానని, డబుల్ ఇంజిన్ సర్కార్తో అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని చంద్రబాబు వివరించారు. "ఆంధ్రప్రదేశ్ను కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే నా ఏకైక సంకల్పం. కృష్ణా, గోదావరి సహా అన్ని నదులను అనుసంధానించి, రిజర్వాయర్లను నింపగలిగితే ఒక ఏడాది వర్షాలు లేకపోయినా ఇబ్బంది ఉండదు. చెరువులు నింపాలి, భూగర్భ జలాలను పెంచాలి. భూమిని ఒక పెద్ద జలాశయంగా మార్చాలి" అని తన దార్శనికతను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





**నమస్తే హైదరాబాద్ :** స్వామియే శరణం అయ్యప్ప%" ర్ఠ% హరి హరి వాసనే శరణం అయ్యప్ప%" ర్ఠ%" అంటూ వేలాదిమంది అయ్యప్ప మాలధారుల ఘోషతో బుధవారం బుధవారం ముసునూరు గురు రాఘవేంద్ర కాలనీ ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులలో మునిగిపోయింది. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం వద్ద అత్యంత వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తులను అద్భుతమైన భక్తి అనుభూతికి చేరువ చేసింది.కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాన్ని కాశీ–శబరిమలై దేవాలయాల శైలిలో కనువిందుగా తీర్చిదిద్దారు. రంగురంగుల పుష్పాల అలంకరణలు, దీపాలతో ప్రకాశించే మంటపం, దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలుఈన్నీ కలసి ప్రాంగణం మొత్తం దివ్యానుభూతిని పాలు పంచాయి.భక్తుల రాకతో ఎమ్మెల్యే నివాసం ప్రాంతం పురమాయమైనట్టు, ఉత్సవ వాతావరణం నెలకొంది.సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పడిపూజలు రాత్రి 11 గంటల వరకు నిరవధికంగా కొనసాగాయి. గురు స్వాములు ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించటం కార్యక్రమానికి మరింత పౌరాణిక గౌరవాన్ని తెచ్చింది.శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు

అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకం

భక్తులను ఆకట్టుకున్న పేటతుళ్ళి

శాస్త్రోక్తంగా నిర్వహించిన పదునెట్టంబడి పూజలు అనంతరం పదునెట్టంబడిపై దీపాల ప్రదీపణం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి వేలాదిమంది వేలాదిమందిభక్తులు హాజరయ్యారు. కుటుంబాలతో, మాలలతో, పేటతుల్లితో పెద్ద సంఖ్యలో వచ్చిన అయ్యప్ప స్వాములు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాగించారు.

ప్రతి భక్తుడు ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలు,అన్నప్రసాదాలు స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వయంగా భక్తుల పలకరింపులో పాల్గొని పూజా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూఅయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో కావలి నియోజకవర్గ ప్రజలంతా ఆరోగ్యం, సుఖశాంతులు, సంపూర్ణ సుభిక్షంతో ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.పడి పూజ అనేది శబరిమలై అయ్యప్పమాలధారి భక్తికి పరమచిహ్నం. పదునెట్టంబడి అనేది కేవలం మెట్లు కాదుప్రతి మెట్టూ ఒక ఆధ్యాత్మిక ప్రమాణం, ఒక నియమం, మనసు శుద్ధీకరణ. శబరిమలై పూజా సంప్రదాయాల్లో దీనికి ఉన్న ప్రాముఖ్యత అపారమైనది" అన్నారు.అయ్యప్ప స్వామి పడి పూజ మనలోని అహంకారాన్ని తొలగించి, శరణాగతి భావాన్ని పెంపొందిస్తుంది. స్వామి కటాక్షం లభిస్తే ప్రతి భక్తుడి జీవితం సుఖసంతోషాలతో నిండిపోతుంది" అని అన్నారు..అయ్యప్ప స్వామి మహిమను అద్భుతంగా వివరించిన ఎమ్మెల్యే మాటలు భక్తులకు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని కలిగించాయి.భక్తులు భారీగా పాల్గొన్నారు.స్థానికంగా ఇంత పెద్ద స్థాయిలో పూజా కార్యక్రమం జరగడం అరుదని భక్తులు పేర్కొన్నారు.ఆధ్యాత్మికతతో నిండిన అరుదైన పడిపూజుభక్తులకు చిరస్మరణీయం..ఈ మహా పడిపూజ కావలి ప్రాంతంలో ఆధ్యాత్మిక వైభవానికి కొత్త చరిత్రని సృష్టించిందని భక్తులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ కార్యక్రమం భక్తులకు ఎనలేని ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది..ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మీపై మనీల్యాండరింగ్ కేసు సీబీఐ అంటూ సీనియర్ సిటిజన్‌కు వాట్సాప్ కాల్

### డిజిటల్ అరెస్టు పేరిట రూ.80 లక్షల వసూలు

### తిరుపతిలో ఎనిమిది మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

**నమస్తే హైదరాబాద్ :** తిరుపతి(నేరవిభాగం), నవంబరు 19 'మేము ముంబై సీబీఐ అధికారులం. మీపై రూ.583 కోట్ల మనీల్యాండరింగ్ కేసులో మీ పేరుంది. వాట్సాప్ కాల్ ద్వారా మిమ్మల్ని విచారిస్తున్నాం' అంటూ డిజిటల్ అరెస్టు పేరిట భయపెట్టారు దీన్నుంచి బయట పడాలంటే రూ.80 లక్షలు పంపాలంటూ ఒత్తిడి చేశారు. ఇలా తిరుపతిలోని 65 ఏళ్ల సీనియర్ సిటిజన్ నుంచి వివిధ ఖాతాలకు నగదు వేయించుకున్న ఎనిమిది మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరి జాయింట్ అకౌంటులోని దాదాపు రూ.2.5 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను బుధవారం తిరుపతిలో ఎస్పీ సుబ్బరాయుడు మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. డిజిటల్ అరెస్టుకు భయపడిన తిరుపతివాసి నుంచి రూ.80 లక్షలను వివిధ రాష్ట్రాల్లోని మ్యూల్ ఖాతాల్లోకి సైబర్ నేరగాళ్లు జమ చేసుకున్నారు. ఆ తర్వాత వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు తిరుపతి ఈస్ట్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో డీఎస్పీ భక్తవత్సలం స్వీయ పర్యవేక్షణలో ఎస్‌ఐలు, సిబ్బంది ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి నిందితుల కోసం గాలించారు.చివరికి డబ్బులు చేరింది ఎక్కడికంటే..

బాధితుడి అకౌంటు నుంచి రెండు మ్యూల్ అకౌంట్లకు నగదు జమ చేయించారు. ఆ మ్యూల్ ఖాతాల నుంచి 14 రాష్ట్రాల్లోని ఇతర అకౌంట్లకు ఆ మొత్తం చేరింది. చివరికి.. గేమింగ్ యాప్ వినియోగదారులకు ఆ మొత్తం చేరినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ప్రధాన నిందితుడు కోటి బాబుకు టెలిగ్రామ్ ద్వారా హరియాణాలోని డానియల్, చైనాకు చెందిన టియాన్, ఇంకా డీ పేర్లతో ఉన్న విదేశీ నెట్‌వర్కులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. గతేడాది జనవరిలో కోటి బాబు కంబోడియాకు వెళ్లి 24 రోజుల పాటు సైబర్ నేరగాళ్లతో కలిసి పనిచేసి తిరిగి హైదరాబాదుకు వచ్చాడు. ఇక, క్రాంతి కుమార్, పవన్ కుమార్ కలిసి తప్పుడు పత్రాలతో డీకేకే ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ పేరిట జాయింట్ కరెంట్ అకౌంట్ ఓపెన్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఆ ఖాతాలోకి రూ.30 లక్షలు జమకాగా.. ఆ తర్వాత విదేశీ సైబర్ నెట్‌వర్క్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు నిర్ధారించారు. మరికొన్ని కేసుల్లోనూ ఈ ఖాతాను వినియోగించినట్లు బయటపడింది. వాటిపైనా దర్యాప్తు కొనసాగుతోంది. అదనంగా, ఈ అకౌంట్ తెరవడంలో సంబంధిత బ్యాంక్ ఉద్యోగుల ప్రమేయం ఉందా అనేది దానిపైనా విచారిస్తున్నారు.దండే క్రాంతికుమార్, నిమ్మల పవన్‌కుమార్ (అనంతపురం), మానే కోటిబాబు, గుండవేని గౌతమ్ (హైదరాబాదు), పరపాల శ్రీనివాస్ (రాజమండ్రి), ఎం.చంద్రశేఖర్, శివశంకర్, నగారిధన్ ప్రశాంత రెడ్డి (బళ్లారి) అరెస్టయిన వారిలో ఉన్నారు. ఇక, కీలక నిందితుడు హైదరాబాదులోని యూసఫ్‌గూడకు చెందిన మొహమూద్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

అలాంటి వారితో జాగ్రత్త

'నీ అకౌంట్ నుంచి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేస్తే కమీషన్ ఇస్తాం. కేవైసీ పంపు. నెలవారీ ఆదాయం వస్తుంది. కరెంట్ అకౌంట్ ఓపెన్ చేస్తే జీతం వస్తుంది' అని ఎవరైనా చెప్పారంటే.. వాళ్లు సైబర్ నేరగాళ్లే. అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలంటూ ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు. డిజిటల్ అరెస్టుల పేరిట ఎవరైనా బెదిరిస్తే 112 లేదా సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెంబరు 1930 కు ఫోనుచేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ చూపిన అదనపు ఎస్పీ రవిమనోహరాచ్చారి, తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం, సీఐలు శ్రీనివాసులు, వినోద్‌కుమార్, ఎస్‌ఐలు హేమాద్రి, నాగార్జున రెడ్డి, లోకేషకుమార్‌ను ఎస్పీ అభినందించారు.




## వరదనీటి కాలువ పనులకు శంకుస్థాపన ..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :**పట్టణం 7 వ వార్డు పరిధిలో శివసాయి పబ్లిక్ స్కూల్ నుంచి వాసవి నగర్ కల్వర్టు వరకు 78.5 లక్షలతో కొత్తగా నిర్మించబోతున్న వరదనీటి కాలువ పనులకు ఎమ్మెల్యే బుధవారంఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కందుకూరు వచ్చినప్పుడు ఇక్కడ సమస్యలను వివరించగా, పట్టణ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల రూపాయలు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిన్నర సంవత్సరంలో రూ 20 కోట్ల ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. పట్టణంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్య నివారణకు తోపుడు బండ్ల వ్యాపారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాన రోడ్ల వెంబడి ఖాళీగా ఉన్న స్థలాల లో తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలన్నీ ఒకే చోట ఉండేలా నెల్లూరు పట్టణంలో ప్రత్యేకంగా స్మార్ట్ బజార్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రస్తావించారు. తన సూచనలతో మున్సిపల్ కమిషనర్ అనూష నెల్లూరు వెళ్లి స్మార్ట్ బజార్ ను పరిశీలించి వచ్చారని చెప్పారు. అలాంటి స్మార్ట్ బజార్ ను త్వరలో ఎక్కడఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలు అమలు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారని తెలిపారు. అనంతరం అక్కడ అదే ప్రాంతంలో రోడ్డుకు దక్షిణం వైపు 74 లక్షలతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలను చేశారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా పనులు చేయించాలని అధికారులకు సూచించారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకుపార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, అట్నా టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తదితర నాయకులు మున్సిపాలిటీ గణపతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, చల్లా నాగేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, కాంట్రాక్టర్ వడ్డేవల్లి వెంకటరావు ,ఆయా వార్డు అధ్యక్షులు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా




## ఇదెక్కడి ట్విస్టు సామీ.

బిగ్ బాస్ సీజన్ చివరి దశకు చేరుకుంది. మరో మూడు నాలుగు వారాల్లో ఈ సీజన్ ముగియనుంది. మరోవైపు ఇప్పుడు హౌస్ లో ఎమోషనల్ మూమెంట్స్ ప్రేక్షకులను హత్తుకుంటున్నాయి. ఫ్యామిలీ వీక్ లో భాగంగా తమ ఇంట్లో వారిని చూసి ఎమోషనల్ అవుతున్నారు. ప్రతి లెవల్లో జనాలను ఎంటర్టైన్ చేస్తూ.. ఎమోషనల్ చేస్తూ సాగుతుంది. ముఖ్యంగా ఈవారం రీతూ, డీమాన్ ఇద్దరి మధ్య ఫైట్.. సంజన ఫ్యామిలీ ఎంట్రీ.. ఇలా ఎన్నో ఇంట్రెస్టింగ్ క్షణాలు చూస్తూ అడియన్స్ సైతం ఎంజాయ్ చేస్తున్నారు. ఇదెలా ఉంటే.. అటు ఎలిమినేషన్ సమయం కూడా దగ్గరపడింది. ఈ వారం ఎవరు ఎలిమినేటర్ కాబోతున్నారనే సస్పెన్స్ కూడా నెలకొంది.బిగ్ బాస్ సీజన్ 9.. ముందు నుంచి తనూజకు ఫేవర్ చేస్తున్నారనే ప్రచారం నడుస్తుంది. ఆమె తప్పు చేసినా హోస్ట్ నాగార్జున, బిగ్ బాస్ సైతం ఆమెను ఒక్క మాట అనకపోవడం.. తనూజను ఎదురిస్తే ఇక ఆ కంటెస్టెంట్ పని అంతే అంటూ నెట్టింట మీమ్స్, ట్రోల్ జరుగుతున్నాయి. ఇక 11వ వారంలో కెప్టెన్ తనూజకే నామినేషన్ పవర్ ఇచ్చి. ఆమెకు నచ్చిన కంటెస్టెంట్స్ కు 1, 2 టోకెన్స్ ఇచ్చారు.ఈ వారం ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్ పడాల, డీమాన్ పవన్, భరణి, దివ్య నిఖిత, సంజన నామినేషన్లలో ఉన్నారు. సోషల్ మీడియా ఓటింగ్ ప్రకారం అత్యధిక ఓటింగ్ తో కళ్యాణ్ టాప్ ప్లేస్ లో దూసుకుపోతున్నాడు. ఆ తర్వాత ఇమ్మాన్యుయేల్, భరణికి సైతం మంచి ఓటింగ్ వస్తుంది. కానీ డీమాన్ పవన్, దివ్య నిఖిత , సంజన డేంజర్ జోన్ లో ఉన్నట్లు సమాచారం. పదివారాల తర్వాత నామినేషన్లలోకి వచ్చిన ఇమ్మాన్యుయేల్ కు మంచి ఓటింగ్ వస్తుంది. ఈ వారం కళ్యాణ్ పడాల, భరణి, ఇమ్మాన్యుయేల్ ఇప్పటికే సేఫ్ అయినట్లు తెలుస్తోంది.

కానీ ఇప్పుడు సంజన, డీమాన్, దివ్య మాత్రం డేంజర్ జోన్ లో ఉన్నారు. నిజానికి దివ్య గత వారమే ఎలిమినేటర్ కావాల్సి ఉండగా.. ఆమెను సేవ్ చేసి గౌరవ్ ను బయటకు పంపించారు. భరణితో బాండింగ్ కోసం తనూజను టార్గెట్ చేయడమే ఆమె ఆటకు మైనస్ అయ్యింది. దీంతో ఆమెకు గత మూడు నాలుగు వారాలకు దారుణమైన ఓటింగ్ వస్తుంది. అయినప్పటికీ ఆమె సేవ్ అవుతూ వస్తుంది. అయితే ఇప్పుడు కూడా ఆమె సేవ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ దివ్య సేవ్ అయితే సంజన, డీమాన్ మాత్రమే డేంజర్ జోన్ లో ఉంటారు. వీరిద్దరిలో డీమాన్ స్ట్రాంగ్ కంటెస్టెంట్ కానీ.. గేమ్ ను మలుపు తిప్పేందుకు అతడిని బయటకు పంపిన చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. డీమాన్ సేవ్ అయితే సంజన ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ వారం ఎవరు ఎలిమినేట్ కానున్నారో తెలియాలంటే శనివారం వరకు వెయిట్ చేయాల్సిందే.





## రోజూ గుప్పెడు పిస్తా తింటే డాక్టర్‌తో పనే లేదు!

పిస్తాలోని మోనో, పాలి అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాల్లోని వాపులను దూరం చేస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

జీర్ణక్రియ, బరువు తగ్గడం:

ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తిని పెంచి, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

ఫైబర్, ప్రోటీన్ కలయిక వల్ల పొట్ట నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉంటుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

రోజువారీ స్నాక్స్‌లో భాగంగా పిస్తాలు తీసుకోవడం వల్ల అధిక కేలరీలు తీసుకోకుండా ఉంటారు.

కంటి ఆరోగ్యం:

పిస్తాలో ఉండే లుటీన్, జియాజాంతిన్ సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచి, రెటీనాను సంరక్షిస్తాయి.

ఇవి ముఖ్యంగా శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. ఇది వయసు పెరుగుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు

%పిస్తాకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే, ఇది తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు.

పిండి పదార్థాలతో పాటు పిస్తా తింటే, ఆ పిండి పదార్థాల నుంచి విడుదలయ్యే చక్కెరను నియంత్రించడంలో పిస్తా సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.

రోగనిరోధక శక్తి, చర్మ సౌందర్యం:

పిస్తాలో ఉండే విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా దోహదపడుతుంది.

విటమిన్ %దీ%6 (పైరిడాక్సిన్) రక్త కణాల తయారీలో, శరీరంలోని జీవక్రియలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చిన్న చిట్కా: రోజుకు సుమారు 30 గ్రాములు (గుప్పెడు) పిస్తాలను తినడం వల్ల మీరు ఈ అన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వాటిని ఉప్పు లేకుండా, సహజ రూపంలో తీసుకోవడం ఉత్తమం.

గమనిక: ఈ వార్త పిస్తాలలో ఉండే పోషకాలు, వాటి సాధారణ ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేస్తుంది. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేదా దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సలహా కోసం డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి.



## ఇక కేఫ్‌తో పని లేదు..

భారతదేశంలో టీ ప్రియులకు కొరత లేదు. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు దీన్ని ఇష్టపడుతారు. ఇక వర్షాకాలం, శీతాకాలంలో వస్తే ప్రతి ఒక్కరికి వేడి వేడి పొగలు కక్కే టీ కావాల్సిందే.. ప్రస్తుతం మార్కెట్‌లో రకరకాల టీలు అందుబాటులో ఉన్నాయ్.. అలాంటి ఒకటే ఈ తందూరి టీ కూడా. ఇది కొద్దిగా కాస్టీగా ఉన్న సూపర్ టేస్ట్ ఉంది. ఒక ఫ్యామిలీ మొత్తం కేఫ్‌కు వెళ్లి టీ తాగాలంటే కష్టం. కాబట్టి దుఖానానికి వెళ్ల కుండా ఇంట్లోనే మట్టి వాసనతో మైమరిపించే తందూరి టీ ఎలా తయారు చేసుకోవాలి ఇక్కడ తెలుసుకోండి.ముందుగా ఒక పాత్రలో నీళ్ళు పోసి మరిగించాలి. నీళ్లు మరిగిన తర్వాత టీ పొడి, అల్లం, ఏలకులు వేయాలి. కావాలనుకుంటే లవంగాలు కూడా వేయవచ్చు. ఈ పదార్థాలన్నీ వేసి మరిగించాలి.టీ పొడి గోధుమ రంగులోకి మారడం ప్రారంభించి, నీరు రంగు మారడం ప్రారంభించినప్పుడు, పాలు చక్కెర వేసి మరిగే వరకు వేచి ఉండండి.ఇప్పుడు, మరొక స్టవ్‌ను వెలిగించి, దానిపై నేరుగా ఒక మట్టి కుండ లేదా ఒక చిన్న మట్టి కుండను వేడి చేయండి. కుండ కొద్దిగా నల్లగా మారిన తర్వాత వేడి కుండను వెండి గిన్నెలో ఉంచండి.

తరువాత, నెమ్మదిగా, టీని అందులో పోయాలి. మీరు ఈ టీని కుండలో పోసినప్పుడు, దాని నుండి పొగ వస్తుంది. అంతే, మీ రుచికరమైన తందూరి టీ రెడీ అయినట్టే . మీరు రుచిని పెంచాలనుకుంటే, మీకు నచ్చితే కొంచెం దాల్చిన చెక్క లేదా ఏలకులు కూడా యాడ్ చేసుకోవచ్చు.

తందూరి టీ తయారుచేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు

బంకమట్టితో తయారు చేసిన గ్లాస్‌లో టీ తాగడం వల్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, గ్యాస్ అసిడిటీ నుండి ఉపశమనం కలుగుతుంది.

టీ తయారుచేసేటప్పుడు పెయింట్ చేసిన లేదా మెరుస్తున్న మట్టి కుండలను ఉపయోగించవద్దు, ఎందుకంటే ఇవి హానికరం.మట్టి కుండను ఓవెన్‌లో ఉంచి వేడి చేసినప్పుడు అది దాదాపు నల్లగా మారే వరకు వేడి చేయండి. టీ తయారుచేసేటప్పుడు, మీరు పుదీనా, చాక్లెట్ లేదా జెల్లో టీని ప్రయత్నించవచ్చు.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా హార్దిక్, బుమ్రా..

వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నవంబర్ 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అతను కేవలం టీ20 ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వర్క్ లోడ్ తగ్గించుకునే ఉద్దేశంతో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది.సెప్టెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు హార్దిక్ పాండ్యా తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ప్లేయింగ్‌కు తిరిగి వచ్చే ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హార్దిక్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున, ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు బీసీసీఐ మెడికల్ టీమ్, హార్దిక్ ఇద్దరూ కలిసి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారించాలని నిర్ణయించుకున్నారు.

ఫాస్ట్ బౌలర్ల వర్క్ లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా, జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది.

గాయం నుంచి కోలుకున్న తర్వాత, హార్దిక్ పాండ్యా ముందుగా బరోడా తరఫున సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లలో పాల్గొంటాడు. 2026లో జరగబోయే టీ20 ప్రపంచ కప్ వరకు 50 ఓవర్ల క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. వచ్చే ఐపీఎల్ తర్వాతే సీనియర్ ఆటగాళ్లు 2027 వన్డే ప్రపంచ కప్ సైకిల్‌పై దృష్టి పెడతారు.



## టీమిండియాపై తోపు రికార్డు..

న్యూజిలాండ్‌పై షాయ్ హోప్ అద్భుతమైన సెంచరీ చేశాడు. ధోని మాదిరిగా సిక్స్ కొట్టి సెంచరీ పూర్తీ చేశాడు. హోప్ 66 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే.. హోప్ తన సెంచరీని వెస్టిండీస్ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సాధించాడు. ఇది అతడి వన్డే కెరీర్‌లో 19వ సెంచరీ కాగా.. షాయ్ హోప్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ కారణంగా వెస్టిండీస్ జట్టు 34 ఓవర్లలో 247 పరుగులు చేయగలిగింది.


న్యూజిలాండ్‌పై తొలిసారిగా షాయ్ హోప్ సెంచరీ..

న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు పేలవమైన ఆరంభాన్ని సాధించింది. 40 పరుగులలోపు రెండు వికెట్లు కోల్పోయారు. 86 పరుగులు చేరుకునే సమయానికి సగం జట్టు పెవిలియన్ చేరారు. అయితేనేం షాయ్ హోప్ ఒక ఎండ్‌లో పాతుకుపోయాడు. ఈ క్రమంలోనే కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడటమే కాకుండా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఆ జట్టుపై తన తొలి %ాణ×% సెంచరీని కూడా నమోదు చేశాడు.

వన్డేల్లో 6000 పరుగులు..

షాయ్ హోప్ 69 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 109 పరుగులు చేశాడు. అతను 66 బంతుల్లో తన సెంచరీని చేరుకున్నాడు. ఈ సెంచరీతో హోప్ వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు పూర్తి చేశాడు. అలాగే ఈ ఘటన 142 ఇన్నింగ్స్‌లలో సాధించాడు. వెస్టిండీస్ తరపున వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు సాధించిన రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్ షాయ్ హోప్.ధోని సలహా ఆటలో మార్పు..

షాయ్ హోప్ తన ఆటలో మార్పు కోసం ధోని నుంచి కొన్ని సలహాలు అడిగాడు. ధోని ఇచ్చిన టెక్నిక్స్‌తో తన ఆటను పూర్తిగా మార్చుకున్న హోప్.. వరుసగా సెంచరీలతో అదరగొట్టాడు. అలాగే టీమిండియాపై కూడా హోప్‌రఉ మంచి ట్రాక్ రికార్డు ఉందన్నది తెలిసిందే.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..